

# మిడ్‌నైట్ ఛాన్సెస్

## ఎం. ఆర్. రాజీ

"యూ... డేర్ డెవిల్..." కసిగా అన్నాడు అనుదీప్- విరాళితో.

"యస్... అయామ్ డేర్ డెవిల్... థాంక్స్ ఫర్ ద సిన్సియర్ కాంప్లిమెంట్..." చిరునవ్వుతో అంది విరాళి.

"నీ కన్నులు సిగ్గులేదు" ఇంకా కచ్చగా అన్నాడు అనుదీప్.

"పూర్ అనుదీప్... నా కన్నులు సిగ్గు వుంటే, సిగ్గూ, శరమూ లేని, నీలాంటి క్యారెక్టర్‌లెస్ స్టుపిడ్‌తో, ఇలా బెడ్డుమీద బట్టలు లేకుండా వుంటానా? నేను డేర్ డెవిల్‌నే కాదు, బేర్ డెవిల్‌ని కూడా..." నూలుపోగైనా లేని తన బేర్ బాడీని ఎదురుగా వున్న అద్దంలో చూసుకుంటూ అంది విరాళి.

ఒక్క క్షణం ఏం మాట్లాడాలో, ఏం చేయాలో... అర్థం కాలేదు. తనామెని ఏం చేయలేదు. ఆమె తలచుకుంటే తనని ఏద్దైనా చేస్తుందేమో... అరగంట క్రితం ఆ బేర్ బాడీని తను తనివితీరా అనుభవించిన విషయం గుర్తొచ్చినా, వళ్ళు వులకించడంలేదు. పైగా చిన్న జలదరింపు కలుగుతోంది.

అసలు వాళ్ళ పరిచయమే చిత్రంగా జరిగింది - ఆరు నెలల క్రితం.

** *** **

అనుదీప్ ఆస్తిపరుడు, పైగా ఒక విధమైన సెక్స్‌మానిక్. కనిపించిన అమ్మాయిని వదిలి పెట్టే అలవాటు లేదు. అందుకోసం ఎంత డబ్బయినా ఖర్చు చేయలడు... ఏ అఘాయిత్యానికైనా సిద్ధపడగలడు...

ఓరోజు కారులో వెళ్తున్నాడు.

రాత్రి పదకొండు దాటింది.

టాంక్‌బండ్ నుంచి కారు వెళ్తోంది.

చల్లటి గాలి రివ్వున లోపలికి వీస్తూ, హాయినిస్తోంది. బుద్ధుడి విగ్రహం నిశ్చలంగా కనిపిస్తోంది. కాసేపాగి, రిలాక్స్ కావాలనుకున్నాడు.

## బేర్ డెవిల్

అప్పటికే రెండు 'ఆఫ్'లు పూర్తి చేశాడు. అయినా అనుదీప్‌కు కిక్కు రావడం లేదు. ఓ పక్కన కారాపాడు.

చల్లగాలి మొహాన్ని స్పృశిస్తోంది. రెయిలింగ్‌ని ఆనుకొని నిలబడ్డాడు. వాతావరణం చాలా ఆహ్లాదంగా వుంది. చలికాలం కావడంవల్ల పెద్దరష్ లేదు. జనాలు ఇళ్ళలో ముసుగు తన్ని పడుకొని ఉంటారు. అప్పుడప్పుడు కార్లు, స్కూటర్లు వెళ్తున్నాయి.

ఈ టైంలో ఓ కనక్కులాంటి అమ్మాయి వెంట వుంటే ఎలా ఉంటుందనే అయిడియా అనుదీప్‌కు రావడం యాదృచ్ఛికం కాదు. సర్వసాధారణం. ఇలాంటి ఐడియాలు అతని మనసులో ఎప్పుడూ స్టాక్‌గా వుంటూనే వుంటాయి.

సరిగ్గా అతని దృష్టి అప్పుడు పడింది కాస్తంత దూరంలో రెయిలింగ్‌ని ఆనుకొని నిలబడి వున్న అమ్మాయి మీద.

ఇంతరాత్రి వేళ... అదీ ఓ అందమైన అమ్మాయి... కొంపదీసి ఆత్మహత్యా ప్రయత్నం కాదుకదా... ఆ ఆలోచన రాగానే అతనికి ఆమెను కాపాడాలనిపించింది. దానిక్కారణం అతనిలో వున్న మానవతా దృక్పథం కాదు, ఆ అమ్మాయి శరీరం తనకు పనికి వస్తుందేమోనన్న ఆశ. అతని బుర్ర చురుగ్గా పనిచేస్తోంది. ఆ అమ్మాయి ఓ కాలుని రెయిలింగ్‌కు అటువైపు వేయబోతోంది.

అప్పుడే వేగంగా రియాక్టయ్యాడు అనుదీప్.

ఆ అమ్మాయివైపు పరుగెత్తాడు. ఆమె రెండో కాలు రెయిలింగ్‌కు అటువైపు పడక ముందే, ఆమె భుజాలు పట్టుకున్నాడు. ఆమె మెత్తటి నునుపైన భుజాలు అతని చేతుల్లో నలిగిపోతున్నాయి.

ఆమె ఆ హఠాత్ పరిణామంతో బిత్తరపోయింది. కోపంగా అతని వైపు చూసింది. అతనది ఏ మాత్రం పట్టించుకోకుండా ఆమెను పక్కకి లాగాడు.

"ఏయ్... మిస్టర్... ఏంటిది?" కోపంగా అడిగింది.

"నేనడగాల్సిన ప్రశ్న మీరడుగుతున్నారు. ఆత్మహత్య చేసుకోవడం మహా పాపం తెలుసా..."

"తెలుసు...అయినా మీకా విషయం తెలిసి ఎందుకు ఆత్మహత్య చేసుకోవడానికి యిక్కడికి వచ్చారు?" తాపీగా అడిగింది.

అతను తెల్లబోయి... "నేనా... నేను ఆత్మహత్య చేసుకోవడమేమిటి? నాకా ఖర్మ పట్టలేదు..." కోపంగా అన్నాడు.

"ఛ... నిజమా... మరా ఖర్మ మాకు పట్టిందనుకున్నారా?"

"అంటే మీరు ఆత్మహత్య చేసుకోబోవడం లేదా?" ఆమె నవ్వింది. పగలబడి మరీ నవ్వింది.

"నేనా? ఆత్మహత్యా... యూ... సీ... ఐయామ్ ఎక్స్‌పర్ట్ ఇన్ స్విమ్మింగ్..."

"మరైతే రెయిలింగ్..."

"సరదాగా రెయిలింగ్ మీద కూచుందామని..."

అతని మొహం సిగ్గుతో ఎర్రబడింది.

'ఓహ్... అయామ్ సారీ... మీరు ఆత్మహత్య చేసుకోబోతున్నారని పొరపడి..."

అతను సిగ్గుపడిపోయాడు.

"వన్స్ ఎగైన్ సారీ..."


"దట్సాల్‌రైట్... ఇంతకీ మీరు..."

"అయామ్ అనుదీప్... ఇండస్ట్రియలిస్ట్ ఏకాంబరం ఏకైక సంతానాన్ని... మరి మీ పేరు...?" అందంగా, సెక్సీగా వున్న ఆమె వంక చూసి అడిగాడు.

"అయామ్ విరాళి... అఫ్‌కోర్స్... మా ఫాదర్ ఇండస్ట్రియలిస్ట్ కాదు... లేట్ రామ్మూర్తి. చనిపోయి ఆరేళ్ళవుతోంది... ప్రస్తుతం... ఓ ఫ్రెండింట్లో పేయింగ్ గెస్ట్‌ని. పాపం తనకి ఘోస్ట్‌లా తయారయ్యాను. ఏదో ఓ జాబ్ వెతుక్కునే ప్రయత్నంలో ఉన్నాను." కింది పెదవిని పై పంటితో నొక్కుకుంటూ అంది.

ఆమెవైపు పరిశీలనగా చూసాడు. ఎంతో మంది అమ్మాయిలను చూసినా, ఇంతందమైన అమ్మాయిని మొదటిసారి చూస్తున్నాడు. చక్కని షేపులతో, చూడ ముచ్చటగా వుంది. ఆమె కళ్ళలో సెక్సీనెస్, కంఠంలో హస్కీనెస్...

"ఏంటి... నన్ను చూడకుండా నా షేపులు చూస్తున్నారా?" ఆమె అనడంతో ఉలిక్కిపడి



"అబ్బే... అదేం కాదు..." అన్నాడు.

"ఏంటి... నేను బావోలేనా?"

"ఛ... ఛ..."

"అంత చండాలంగా వున్నానా?"

"అయ్యో..."

"అంత సింపతీ చూపించుకునేలా ఉన్నానా?"

అప్పటిగ్గానీ ఆమె తనని ఆటపట్టిస్తోందని అర్థం కాలేదు. అర్థమయ్యాక నవ్వి అన్నాడు.

"మీరు టూ యింటలిజెంట్..." అని

'నా యింటలిజెన్సీ ఇప్పుడే ఏం చూశారు?' అనుకుందామె మనసులో.

"మిమ్మల్ని ఎక్కడైనా డ్రాప్ చేయాలా?" అడిగాడామె ఎర్రటి చెర్రీపళ్ళలాంటి పెదవుల్ని కొరుక్కుతినేలా చూస్తూ.

"మిడిల్ డ్రాప్ అవ్వరుగా..." ఆమె తెలివిగా అంది. ఆమె రిటార్డ్‌లకు అతని గూబ అదిరిపోతోంది.

** *** **

"ఏంటి... ఫస్ట్ పరిచయంలోనే నా బాధలన్నీ ఏకరువు పెట్టి, నా తెలివి తేటలన్నీ మీ మీద ప్రయోగించావని అనుకుంటున్నారా? కారులో అతని పక్కనే కూచొని, అతని తొడమీద చేయివేసి అంది.

అతని శరీరంలో చిన్నషాక్... ప్లగ్‌లో వేలు పెట్టినట్టు.

"అదేం లేదు... మీకో దారి చూపించాలని ఆలోచిస్తున్నాను... అతనన్నాడు.

"రియల్లీ... ఓహ్... థాంక్యూ..." అంది అతని బుగ్గమీద ముద్దు పెట్టుకొని.

ఇప్పుడూ షాక్ కొట్టింది– హై ఓల్టేజితో.

ఆ తర్వాత అలాంటి షాక్‌లు అలవాటయి పోయాయి అతనికి.

** *** **

ఆమె ఫ్రెండింట్లో నుంచి అనుదీప్ గెస్ట్‌హౌస్‌లోకి షిఫ్ట్ అయ్యింది. జీవితంలో మోరల్ వేల్యూస్ గురించి ఆమె పట్టించుకోలేదు. తనకో మోరల్ సపోర్ట్ కావాలి... అదీ ఫైనాన్షియల్‌గా వెల్ బ్యాగ్రౌండ్ ఉన్న వాళ్ళయితేనే...... అనుదీప్ గెస్ట్‌హౌస్ ఆమె స్వంతమైంది. అనుదీప్ తెలివైనవాడు. అందులోనూ ఉమనైజర్. ఆమె అందాలు ఎలా ఉపయోగించుకోవాలో తెలుసు.

ఆమెను తన గెస్ట్‌హౌజ్‌లోకి తెస్తూనే... ఆ రోజంతా అతను ఆమెతో యుద్ధానికి సిద్ధమయ్యాడు.

గెస్ట్ హౌజ్‌లో పజ్జేసే వాళ్ళందరికీ సెలవిచ్చేసాడు ఆ రాత్రికి.

** *** **

ఆ రాత్రి గెస్ట్‌హౌస్‌లో వున్న ఎ.సి బెడ్రూంలో అతను సర్వ సుఖాలు, స్వర్గసుఖాలూ చవి చూసాడు. ఆమె అందించే ప్రతీ అనుభవం అతనికి కొత్తగానే వుంది.

ఆసలామెలో ఇన్ని టాలెంట్లు వున్నాయా? అన్న ఆశ్చర్యం కలగకపోలేదు.

వాత్స్యాయనుడు ఆమె చూపించే థ్రిల్లింగ్ ఎమోషన్స్ చూస్తే, తానెలా మిస్సయ్యానా? అని బెంగపడేవాడేమో!

ఆ రాత్రంతా అతణ్ణి నిద్ర పోనివ్వలేదు. ఆమె నిద్రపోలేదు. తన శరీర వీణను ఎలా మీటాలో ఆమె చెప్పింది. అతను కొద్ది క్షణాలు సిగ్గుతో బిక్కచచ్చిపోయేడు. ఆమె ముందు అతనికి తీయని శృంగార ఓటమి ఎదురైంది.

ఆరోజే కాదు, ప్రతీరోజు ఆమెతో అతను స్వర్గసుఖాలు అనుభవిస్తూనే వున్నాడు.

ప్రతి మనిషిని ఎలా ఉపయోగించుకోవాలో తెలిసిన అతనికి, ఆమెను ఎలా ఉపయోగించుకోవాలో తెలిసొచ్చింది.

తను కొత్తగా ప్రారంభించ బోయే బిజినెస్‌కు ముడి సరుకుగా ఓ అమ్మాయి కావాలి... కొన్ని సందర్భాల్లో తను బ్రోకర్‌గా కూడా మారక తప్పదు. కాంట్రాక్టులు... మంత్రులను ఖుషీ చేయడాలు... అధికారులకు అమ్మాయిల నజరానాలు సమర్పించడాలూ...

అతనికో కొత్త ఆలోచన వచ్చింది.

విరాళిని రంగంలోకి దింపేడు. 'నా బిజినెస్‌ను నువ్వే ప్రమోట్ చేయగలవు' అన్నాడు. నీకేం కావాలన్నా ఇస్తానన్నాడు. ఆమె తెలివైంది. అందులోనూ పరిస్థితులను తనకు అనుకూలంగా మరల్చుకోగల నేర్పుకలది.

'సరే'నంది.

ఆమె గమనం మారింది.

శరీర వ్యాపారమే ఆమె గమ్యమైంది.

అతను ఆమెను అన్ని రకాలుగా వాడుకుంటున్నాడు. అందుకు అతను గిల్టీగా ఫీలవ్వడంలేదు. తన తెలివితేటలకు మురిసిపోతున్నాడు.

అతనిలో కొత్త ఆలోచనలు.

తన బిజినెస్ పెరిగిపోతుంది. దానిక్కారణం బిజినెస్‌లో వున్న సిన్సియార్టీ, ప్రోడక్ట్‌లో వున్న క్వాలిటీ కాదు. అంతకన్నా, అధికారులను బుట్టలో వేసుకునే విధానం, విరాళిని 'చెక్'గా పెట్టి, మంత్రులతో తను ఆడుకునే వ్యాపార చదరంగపు మెళకువలే.

** *** **

ఇప్పుడతనిలో కొత్త ఆలోచన.

రాజకీయాలలోకి వెళ్ళాలనుకున్నాడు.

డబ్బు వెదజల్లి పబ్లిసిటీ, విరాళిని ఎరగాపెట్టి పార్టీ టికెట్ సంపాదించాడు.

సరిగ్గా అప్పుడే, తమా ఓ పావు కదిపింది విరాళి. తనకి పదికోట్లు కావాలని అడిగింది.

లేదంటే, తన ఆఫర్‌ని కాదంటే, తను అనుదీప్‌తో నగ్నంగా వున్న ఫొటోలు, తనెవరెవరి దగ్గర అనుదీప్‌కోసం, పడక సుఖాన్ని అందించిందో, వాళ్ళ చరిత్రలూ... పత్రికలకిచ్చి, అతని పొలిటికల్ కెరీర్‌ని స్మాష్ చేస్తానంది. అతని అపోజిషన్ శిబిరంలో పేయింగ్ గెస్ట్‌గా చేరతానంది.

అతను బిత్తరపోయేడు.

బిగుసుకు పోయాడు.

బిక్కచచ్చి పోయాడు.

తెలివి తనసొత్తే అనుకున్నాడు.

** *** **

"యూ... ఛీట్... బట్టలు విప్పి... ఈ రాత్రి ఇంత సుఖాన్ని అందించి, ఇలా బ్లాక్‌మెయిల్ చేస్తావా? డేర్ డెవిల్. .." కోపంగా మరోసారి అన్నాడు.

"చెప్పాగా... బేర్ డెవిల్‌ని అనికూడా... ఆడదాని బట్టలు విప్పి, సుఖాన్ని అందించి, ఓ గుడ్డముక్క అందిస్తే తృప్తి పడుతుందనుకున్నావా? నన్ను అడ్డంగాపెట్టి, నువ్వు కోట్లు సంపాదించేవు. మరినిన్ను అడ్డంగా పెట్టి నేను సంపాదించుకోవద్దూ... నా అందం తరిగాక, నన్ను నువ్వు తరిమివేస్తావన్న విషయం నాకూ తెలుసు. ఈ బేర్ అండ్ డేర్ డెవిల్‌తో పెట్టుకోకు, సాయంత్రంలోగా క్యాష్... అక్షరాల పదికోట్లు అందాలి. లేకపోతే... మన బేర్‌బాడీల ఫొటోలు... గోడలమీద వుంటాయి పోస్టర్లుగా... మైండిట్..., ఆమెలేచి బట్టలు కట్టుకొని బయటకు నడిచింది.

ఇప్పుడతనికి ఒక్కటే మార్గం. ఆ బేర్ డెవిల్‌తో 'రాజీ'కి రావడం. అయినా ఇద్దరు అవకాశవాదుల మధ్య నైతికా నైతికాలెలా బట్టకట్టి బతుకుతాయి...?